క్లుప్తంగా

గంగమ్మ ఆలయంలో ప్రతిష్ఠాపనోత్సవాలు



ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

సారంగాపూర్: మండలంలోని రేచపల్లి గ్రామంలో గంగపుత్రులు నిర్మించిన ఆలయ ప్రతిష్ఠాపనోత్సవాల్లో ఎమ్మెల్సీ ఎల్.రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం రేచపల్లి గ్రామపంచాయతీలో 12 మందికి సీఎంఆర్‌ఎఫ్ కింద మంజూరైన రూ.3.50లక్షల విలువ గల చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామానికి చెందిన మోత్కూరి రిషిక్ సాయి అనే బాలుడు అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని వారు పరామర్శించారు. ఎంపీపీ కోల జమున, జెడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి, వైస్‌ఎంపీపీ సొల్లు సురేందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గుర్రాల రాజేందర్ రెడ్డి, సర్పంచ్ ఎడమల జయ, ఎంపీటీసీ లావ ణ్యరాథోడ్, ఉపసర్పంచ్ రాచకొండ రాజేశం పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం



చెక్కు అందజేస్తున్న నాయకులు

ఇబ్రహీంపట్నం: పేదలను అన్నివిధాలా ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయం అని బీఆర్‌ఎస్ నాయకుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలోని కాపు సంఘం భవనంలో మండలంలోని 30మందికి రూ.8లక్షల విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భారతి, సర్పంచులు నేమూరి లత, గంగాధర్, సంగం సాగర్, ఎంపీటీసీలు పానకంటి వెంకటి, తిమ్మణి రాములు, జైలేష్, ఉపసర్పంచ్ రాంరెడ్డి, నాయకులు నేమూరి సత్యనారాయణ, జాజాల జగన్‌రావు, గుంటి దేవయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



కొండాపూర్‌లో సమావేశమైన నాయకులు

వెల్గటూర్: బీఆర్‌ఎస్ వెల్గటూర్, ఎండపల్లి మండలాల విస్తృత స్థాయి సమావేశాన్ని మంగళవారం మండల అధ్యక్షుడు చల్లూరి రాంచంద్రం, సంహాచలం జగన్ ఆధ్వర్యంలో జగదేవుపేట, కొండాపూర్ గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచంద్రం, జగన్ మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఎంపీపీ కూనమల్ల లక్ష్మి, జగదేవుపేట సర్పంచ్ గాగిరెడ్డి లింగమ్మ, పార్టీ వెల్గటూర్ మండల ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, రెండు మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలరించిన వీడ్కోలు పార్టీ



నృత్యం చేస్తున్న విద్యార్థులు

కథలాపూర్: మండలంలోని బొమ్మెన జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు పార్టీ నిర్వహించారు. ఉపాధ్యాయులు సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు సూచనలిచ్చారు. ఉత్తమ ఫలితాలతో పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ఎంఈవో ఆనందరావు, హెచ్‌ఎం అంబటి రవి, ఉపాధ్యాయులు ఖలీద్ పాషా, గంగాధర్, శేషగిరి పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం అధ్యక్షుడిగా చంద్రయ్య



మెట్‌పల్లి: పట్టణ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం అధ్యక్షుడిగా పులిమామిడి చంద్రయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం సంఘ భవనంలో ఎన్నికలు జరగగా, అధ్యక్ష పదవికి ఇద్దరు పోటీ పడ్డారు. ఇందులో అత్యధికంగా ఓట్లు సాధించిన చంద్రయ్య గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

కరాటే శిక్షణ.. ఆత్మరక్షణ

- చైతన్యం పెంచడానికి, ఆత్మరక్షణకు కస్తూర్బా స్కూల్లో అమలు
- ప్రతిభ చాటుతున్న ఉప్పుమడుగు పాఠశాల విద్యార్థినులు
- వివిధ పోటీల్లో 46 మందికి మెడల్స్



కరాటే శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

రాయికల్: బాలికల్లో చైతన్యం పెంచడానికి, ఆత్మరక్షణకు రాష్ట్రవ్యాప్తంగా కస్తూర్బా పాఠశాలల్లో కరాటే నేర్పిస్తున్నారు. ఏటా విద్యార్థులు కరాటేలో తమ నైపుణ్యాన్ని పెంచుకోవడంతో పాటు పోటీల్లో తమ ప్రతిభను చాటుతున్నారు. నిత్యం కరాటే సాధనతో ఏకాగ్రతతో పాటు మనోధైర్యం కలిగిస్తోందని విద్యార్థులు పేర్కొంటున్నారు.

46మంది విద్యార్థులకు మెడల్స్..

రాయికల్ మండలం ఉప్పుమడుగు గ్రామంలోని కస్తూర్బా పాఠశాలలో 209 మంది విద్యార్థులు ఉండగా ఏటా విద్యార్థులు శిక్షణ తీసుకుని కరాటేలో తమ ప్రతిభను చాటుతున్నారు. పాఠశాలకు చెందిన 46 మంది విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొని 60 బ్లాక్, ఆరెంజ్ బెల్టులు, మెడల్స్ గెలుచుకున్నారు. ఓవైపు విద్య అందిస్తూనే మరోవైపు వృత్తి నైపుణ్య శిక్షణ అందిస్తున్నారు. ఆత్మస్థైర్యం కల్పించడానికి ఉపయోగపడుతోందని విద్యార్థులు తమ మనోగతాలను వివరించారు.

విద్యార్థులు ఉత్సాహంగా నేర్చుకుంటున్నారు



కేజీబీవీ పాఠశాలల్లో కరాటే శిక్షణలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. సమస్యలు ఎదురైనప్పుడు ఒంటరిగా ఎదుర్కొనేందుకు విద్యార్థినులకు కరాటే శిక్షణను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

– శోభారాణి, ప్రత్యేకాధికారి, కేజీబీవీ, ఉప్పుమడుగు, రాయికల్

ఆత్మవిశ్వాసం పెరిగింది



కరాటే నేర్చుకోవడంతో ఆత్మవిశ్వాసం పెరిగింది. మహిళలు, యువతులపై పెరుగుతున్న దాడుల దృష్ట్యా ప్రతి విద్యార్థిని కరాటే నేర్చుకోవాలి. తమను తాము కాపాడుకోవడానికి కరాటే తోడ్పడుతుంది. – గాయత్రి, 10వ తరగతి

సమస్యలను ఎదుర్కోవచ్చు



కరాటేతో సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనేందుకు శక్తి కలిగింది. కరాటేలో పలు పోటీల్లో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నాం. ఈ శిక్షణ ద్వారా చదువుపై ఏకాగ్రత పెరుగుతుంది. – సాత్విక, 8వ తరగతి

క్రమశిక్షణ పెంచుతుంది



కరాటే మహిళలకు, యువతులకు ఎంతో ఉపయోగకరం. ఈ విద్య ఆత్మరక్షణతో పాటు, క్రమశిక్షణను పెంచుతుంది. – హన్సిక, 8వ తరగతి

‘మీరు నేను’తో సమస్యలు పరిష్కారం



కమ్మునూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్

సారంగాపూర్: మీరు నేను కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సత్వర పరిష్కారం దొరుతుందనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఉదయం 6 గంటల నుంచే మంగేళ, కమ్మునూర్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. కాగా సోమవారం రాత్రి మంగేళ గ్రామంలో పల్లెనిద్రలో భాగంగా ఆ గ్రామంలో బసచేసి అక్కడే నిద్ర చేశారు. ఉదయం రెండు గ్రామాల్లోని అన్ని వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ మండల స్థాయి అధికారులతో వాటిని పరిష్కరించారు. కొన్ని సమస్యలను జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నర్సింహులపల్లెకు చెందిన చిక్కుల్ల మల్లేశం విద్యుత్‌షాక్‌తో మృతిచెందగా ఆయన కుటుంబానికి ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.5లక్షల విలువ గల చెక్కు అందజేశారు. తుంగూర్ గ్రామంలో శ్రీరేణుకా ఎల్లమ్మదేవి పట్నాల కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ జెడ్పీటీసీలు కొల్ముల రమణ, ముక్క శంకర్, సర్పంచ్‌లు బందెల మరియ, చుంచు శారద, రిక్కల ప్రభాకర్, ఎంపీటీసీ ఎడ్ల సృజనాసుశీల్, పార్టీ మండల అధ్యక్షుడు నారపాక రమేశ్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ మేరుగు రాజేశం పాల్గొన్నారు.

పసుపు రైతులపై జీవన్‌రెడ్డికి చిత్తశుద్ధి లేదు

రాయికల్: పసుపు రైతులపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి చిత్తశుద్ధి లేదని, పసుపు రైతుల విషయంలో ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను జీవన్‌రెడ్డి ఏనాడైనా విమర్శించాడా అని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆరోపించారు. ఈ మేరకు పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు కొట్లాడుతుంటే దానికి భిన్నంగా జగిత్యాల నియోజకవర్గంలో మాత్రం బీజేపీ, కాంగ్రెస్ నాయకులు దోస్తులన్నారు. పసుపు బోర్డు తీసుకువస్తానని ఎంపీ ధర్మపురి అర్వింద్ బాండ్ పేపర్ రాసిన విషయం, క్వింటాల్ పసుపునకు రూ.15వేలు ఇస్తానన్న హామీ ఇచ్చి మరిచిపోయారని విమర్శించారు. నియోజకవర్గంలో 2069 ఎకరాల్లో పసుపు పంట పండిస్తున్నారని, ఏనాడు కూడా పసుపు రైతులపై జీవన్‌రెడ్డి మాట్లాడటం లేదన్నారు. జెడ్పీటీసీ జాదవ్ అశ్విని, మున్సిపల్‌చైర్మన్ మోర హన్మండ్లు, వైస్‌చైర్మన్ రమాదేవి, సింగిల్‌విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తలారి రాజేశ్, కౌన్సిలర్లు శ్రీధర్‌రెడ్డి, ఎలిగేటి అనిల్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అనుపురం శ్రీనివాస్‌గౌడ్, నాయకులు నందునాయక్ పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ యాస్మిన్‌బాషా

జగిత్యాలటౌన్: పశువైద్య, పశుసంవర్ధక శాఖ తెలంగాణ నాన్‌గెజిటెడ్ వెటర్నేరియన్స్ అసోసియేషన్ (టీఎన్జీవీఏ) నూతన సంవత్సరం డైరీని కలెక్టర్ యాస్మిన్‌బాషా మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి గోపాలక్రిష్ణమూర్తితో పాటు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కందుకూరి పూర్ణచందర్, కార్యదర్శి నాగేందర్‌రెడ్డి, కోశాధికారి గణేశ్, ఉపాధ్యక్షులు దైవవీణ సురేఖ, గరిగంటి రవి, ఎలిగేటి రవీందర్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, అశోక్, శైలజ, శ్రావణి పాల్గొన్నారు.

‘వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి’



మాట్లాడుతున్న విజయలక్ష్మి

జగిత్యాలటౌన్: జగిత్యాల అభివృద్ధికి బాటలు వేసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని విమర్శించే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి అన్నారు. ఏ తప్పు చేయనిదే మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి ఎందుకు రాజీనామా చేశారని శ్రావణిని ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఐదేళ్ల కోసం అధికారం ఇస్తే మూడేళ్లకే రాజీనామా చేసిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బోగ శ్రావణికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత లేదన్నరు. బల్దియా ఫ్లోర్ లీడర్ కల్లెపెల్లి దుర్గయ్య, కౌన్సిలర్ నక్క జీవన్, మాజీ కౌన్సిలర్లు గాజుల రాజేందర్, కోర్టు శ్రీనివాస్, మన్సూర్ నాయకులు రమేశ్‌రావు, రాజేశ్ పాల్గొన్నారు.

స్వయం ఉపాధి యూనిట్లతో ఆర్థికాభివృద్ధి సాధించాలి



డ్రా తీస్తున్న ఎంపీడీవో, ఎంపీపీ

జగిత్యాలరూరల్: స్వయం ఉపాధి యూనిట్లతో ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎంపీడీవో రాజేశ్వరి అన్నారు. ఈ మేరకు మంగళవారం జగిత్యాల మండల పరిషత్ కార్యాలయంలో మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన మూడు యూనిట్ల లబ్ధిదారులను లక్కీడ్రా పద్ధతిలో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగిత్యాల రూరల్ మండలానికి మూడు యూనిట్లకు గాను రూ.2లక్షల యూనిట్లు 2, రూ.లక్ష యూనిట్ ఒకటి డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పాలెపు రాజేంద్రప్రసాద్, ఎంపీవో రవిబాబు, సూపరింటెండెంట్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦విద్యుదాఘాతంతో గేదె మృతి

రాయికల్: మండలంలోని వీరాపూర్ గ్రామంలోని కామోజీ శంకర్ అనే రైతుకు చెందిన గేదె మంగళవారం విద్యుదాఘాతంతో మృతిచెందింది. రైతు వివరాల ప్రకారం దనరేకుల గంగమల్లు వ్యవసాయ బావి వద్ద మేత మేస్తుండగా మోటారు పైపునకు కరెంట్ సరఫరా కావడంతో దానికి తగిలిన గేదె అక్కడికక్కడే మృతిచెందింది.

✦జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి

జగిత్యాలటౌన్: ప్రత్యేక చట్టం తీసుకొచ్చి రక్షణ కల్పించాలని జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చీటి శ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. మెట్‌పల్లిలోని ఓ రిపోర్టర్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం స్థానిక తహసీల్ చౌరస్తాలో ధర్నా చేశారు. ప్రతినిధులు ప్రదీప్‌కుమార్, బొడ్డుపెల్లి అంజయ్య, జహీర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

✦మ్యాడంపల్లిలో టీబీపై అవగాహన

మల్యాల: మండలంలోని మ్యాడంపల్లి గ్రామంలో మంగళవారం స్థానికులకు టీబీ నివారణ, టీబీవ్యాప్తి, కట్టడిపై ఎంఎల్‌హెచ్‌పీ కొత్తూరి రేణుక అవగాహన కల్పించారు.

✦క్షేత్రస్థాయి పంటల పరిశీలన

వెల్గటూర్: ఎండపల్లి మండలంలోని పైడిపెల్లి, గొడిశెలపేట గ్రామాల్లో ధర్మపురి డివిజన్ రెగ్యులర్ ఏడీఏ రాంచదర్ వివిధ రకాల పంటల క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. గొడిశెలపేట గ్రామంలో పెసర, వరిపంటను పరిశీలించారు. అనంతరం పైడిపెల్లి సర్పంచ్ గంగుల నగేష్‌కు చెందిన పామాయిల్ పంటను పరిశీలించారు. గొడిశెలపేట రైతువేదికలో పామాయిల్ పంట గురించి రైతులకు వివరించి ఆన్‌లైన్‌లో పంటల నమోదు చేశారు. కార్యక్రమంలో ఏఈవో అయ్యోరి వినోద్, పైడిపెల్లి సర్పంచ్ గంగుల నగేష్ పాల్గొన్నారు.

✦ఐక్యంగా పనిచేయాలి

సారంగాపూర్: ఐక్యంగా పనిచేస్తేనే బీజేపీ విజయం సాధిస్తుందని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముదుగంటి రవీందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం రేచపల్లిలో గంగమ్మ ఆలయ ప్రతిష్ఠాపనోత్సవాలు, తుంగూర్‌లో శ్రీరేణుకా ఎల్లమ్మ పట్నాలు వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తుంగూర్ గ్రామంలో ఆయన మాట్లాడారు. పార్టీ నాయకులు రమేశ్, భూమేశ్‌గౌడ్, దేవరాజం, రమేశ్, రాజశేఖర్, ప్రభాకర్, శశి, సతీశ్, శేఖర్ ఉన్నారు.

✦దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలి

బుగ్గారం: మెట్‌పల్లిలో ఓ ప్రముఖ దినపత్రికలో జర్నలిస్టుగా పనిచేస్తున్న వేణుగోపాల్‌రావుపై శనివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో గుర్తుతెలియని దుండగులు దాడిని ఖండిస్తున్నామని బుగ్గారం పాత్రికేయులు అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ కూడలి వద్ద నిరసన తెలిపారు. బుగ్గారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మొగిలి సుదన్, సీనియర్ పాత్రికేయుడు గంగారెడ్డి, బుక్క ప్రవీణ్, క్లోం నగేష్, గౌరీ శంకర్, దూడ చిరంజీవి, నక్క చంద్రమౌళి, పల్లెర్ల సురేశ్, చిర్ర సత్యం, జైశెట్టి రాకేశపాల్గొన్నారు.

✦బ్యాంక్ మేనేజర్‌కు సన్మానం

ఇబ్రహీంపట్నం: మండలంలోని వేములకుర్తిలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్‌గా కొమ్మ సురేందర్ పనిచేసి బదిలీపై వెళ్తున్న సందర్భంగా గ్రామస్తులు మంగళవారం సన్మానించారు. భరత్‌కుమార్, అంజయ్య, నరేశ్, గంగాధర్, బ్యాంక్ సిబ్బంది లింగేశ్వర్, ప్రదీప్ చంద్, గంగాధర్, రాకేశ్ పాల్గొన్నారు.

కూచిపూడి నృత్య ప్రదర్శన



ధర్మపురి: బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి ధర్మపురి శ్రీలక్ష్మినృసింహస్వామి దేవస్థానంలోని శేషప్ప కళావేదికపై కైవల్య డ్యాన్స్ అకాడమీ నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

ముందస్తుగా ఉగాది వేడుకలు



ఉగాది వేడుకల్లో మహిళలు

జగిత్యాలటౌన్: పట్టణంలోని విరూపాక్షి గార్డెన్స్‌లో మహిళలు ముందస్తుగా ఉగాది వేడుకలు జరుపుకున్నారు. పట్టణంలోని ఆర్యవైశ్య మహిళా కిట్టీపార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ముందస్తుగా ఉగాది వేడుకలు జరుపుకున్నారు. దాదాపు 250కి పైగా పాల్గొన్న మహిళలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

అన్నివర్గాల సంక్షేమానికి కృషి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి: అన్నివర్గాల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్‌కు చెందిన రజకులు మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీజేపీ, కాంగ్రెస్‌లు విమర్శలు చేస్తున్నాయన్నారు. ప్రజలు బీఆర్‌ఎస్‌కు అండగా ఉండి వచ్చే ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛోత్సవ్-2023కి దరఖాస్తులు ఆహ్వానం



పోస్టర్ విడుదల చేస్తున్న కమిషనర్ అయాజ్

కోరుట్ల: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వచ్ఛోత్సవ్ 2023 కార్యక్రమంలో పాల్గొనేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ మంగళవారం తెలిపారు. పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ, సెప్టిక్ ట్యాంక్ సేవలు, చెత్త సేకరణ, రవాణా, వేస్ట్ టు వెల్త్ ఉత్పత్తులు, సాలిడ్ వేస్ట్ నిర్వహణ, ఐఈసీ, సాంకేతిక ఆవిష్కరణలో పాల్గొనే ఔత్సాహిక మహిళలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఐదుగురికి రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎంపిక చేస్తామని కమిషనర్ పేర్కొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



ప్రభుత్వ కళాశాలలో పూర్తయిన ఏర్పాట్లు

కోరుట్ల: ఇంటర్ పరీక్షలకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాట్లు పూర్తి చేశారు. కాగా బుధవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే పరీక్ష కోసం విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 8.30లోపు చేరుకోవాలని కళాశాల సూపరింటెండెంట్ చీఫ్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ శారద సూచించారు.

ధర్మపురిలో..

ధర్మపురి: ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షల కోసం ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ రమేశ్‌బాబు తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్ రాజా శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొత్తం 8 గదులలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

పల్లెప్రకృతి క్రీడాప్రాంగణం ఏర్పాటుపై ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

రాయికల్: మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన రెవెన్యూ భూమిలో మంక్త్యానాయక్ గ్రామ పంచాయతీ పల్లెప్రకృతి వనం, క్రీడాప్రాంగణాన్ని తమ భూమిలో ఏర్పాటు చేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం భూపతిపూర్‌కు చెందిన ప్రజాప్రతినిధులు తహసీల్దార్ ఖయ్యూంకు వినతిపత్రం సమర్పించారు. సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్ మాట్లాడుతూ భూపతిపూర్‌కు చెందిన రెవెన్యూ భూమి అన్యాక్రాంతానికి గురైందని, పలుమార్లు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వెంటనే హద్దులు నిర్ణయించాలని కోరారు. ఉపసర్పంచ్ అన్నవేని వేణు, నాయకులు రాజేంద్రప్రసాద్, రమేశ్‌రెడ్డి, కట్కం వెంకటేశ్, జక్కుల విద్యాసాగర్, మామిడిపల్లి మహేశ్, కృష్ణారెడ్డి, అంజి పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి



కథలాపూర్: కంటి వెలుగు శిబిరంలో కళ్లద్దాలు అందజేస్తున్న ఎంపీపీ రేవతి, వైద్యాధికారి

రాయికల్: కంటి వెలుగును గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి కోరారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని ఒడ్డెలింగాపూర్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఎంపీడీవో సంతోష్‌కుమార్, సర్పంచ్ రవి, మెడికల్ ఆఫీసర్ సతీశ్, కోఆర్డినేటర్ శ్రీధర్, డాక్టర్ మహిపాల్, ల్యాబ్ టెక్నీషియన్ రంజిత్, ఫార్మాసిస్ట్ దీపిక, ఆప్తోమెట్రిస్ట్ సువర్ణ పాల్గొన్నారు.

పెగడపల్లి మండలం ఎల్లాపూర్‌లో..

పెగడపల్లి: మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ శోభ, ఆర్బీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ అంజమ్మ, ఎంపీటీసీ రవి, నంచర్ల విండో చైర్మన్ వేణుగోపాల్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆంజనేయులు, ఉప సర్పంచ్ గంగాధర్‌గౌడ్, సీహెచ్‌వో మహేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

కథలాపూర్ మండలం గంభీర్‌పూర్‌లో..

కథలాపూర్: మండలంలోని గంభీర్‌పూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ఎంపీపీ జవ్వాజి రేవతి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీవో గంగాధర్, సర్పంచ్ పోతు సింధూజ, వైద్యాధికారి సురేంద్ర, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

వేంపల్లిలో కార్యక్రమం పర్యవేక్షణ

మల్లాపూర్: మండలంలోని వేంపల్లి, మొగిలిపేట గ్రామాల్లో కంటివెలుగు వైద్యశిబిరాలను ఎంపీడీవో రాజశ్రీనివాస్ మంగళవారం పర్యవేక్షించారు. మండల వైద్యాధికారి డాక్టర్ వాహిని, కంటివెలుగు ప్రత్యేక వైద్యాధికారులు డాక్టర్ నాగార్జున, డాక్టర్ రాహుల్‌శర్మ, ఎంపీటీసీలు ఓస సత్తెమ్మ, గుగ్లావత్ భూమి, ఉపసర్పంచ్ వెల్మల రాజనర్సయ్య, సామ రవి, హెల్త్ సూపర్‌వైజర్లు ఇందిర, శ్రీనివాస్, నాయకులు బిట్ల నరేశ్, ఓస రాజరెడ్డి, గుగ్లావత్ రాజేందర్ పాల్గొన్నారు.

అల్లీపూర్‌కు పదోతరగతి సెంటర్ మంజూరు

రాయికల్: మండలంలోని అల్లీపూర్ గ్రామంలో నూతనంగా పదో తరగతి పరీక్ష కేంద్రం మంజూరైనట్లు ఎంఈవో గంగాధర్ మంగళవారం తెలిపారు. పరీక్ష కేంద్రం మంజూరు కోసం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎంపీ అర్వింద్ కృషితో కేంద్రం మంజూరైనట్లు ఆయా పార్టీల నాయకులు పేర్కొన్నారు.

గ్రామాల్లో స్వచ్ఛభారత్ మిషన్ టీమ్ సభ్యుల సందర్శన

ఇబ్రహీంపట్నం: మండలంలోని అమ్మక్కపేటలో స్వచ్ఛభారత్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ హరిణి ఆధ్వర్యంలో టీమ్‌లుగా ఏర్పడి మంగళవారం ఇంటింటికీ వెళ్లి సందర్శించారు. గ్రామపంచాయతీ వద్ద గ్రామ కూడళ్లలో ఎక్కడ ఏం ఉన్నాయో మ్యాప్ వేసి 4 టీమ్‌లుగా ఏర్పడి ఒక్కో టీమ్ 15 ఇళ్లను ఎంపిక చేసుకొని సందర్శించారు. నివేదికలను జిల్లా అధికారులకు పంపనున్నట్లు హరిణి పేర్కొన్నారు. ఎంపీడీవో ప్రభు, తహసీల్దార్ మహేశ్వర్, ఎంపీవో కృపాకర్, ఏపీఎం శంకర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



సాయం అందజేస్తున్న సీసీఆర్ సభ్యులు

వెల్గటూర్: అనారోగ్యంతో మృతిచెందిన కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ సభ్యుడు సింగం అంజయ్య కుటుంబానికి సీసీఆర్ సంస్థ సభ్యులు అండగా నిలిచారు. వెల్గటూర్ మండలం జగదేవుపేటకు చెందిన కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ సభ్యుడు సింగం అంజయ్య 8న అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా సంస్థ అధ్యక్షుడు మంచికట్ల అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి భూక్య చరణ్‌కాంత్ గార్ల సూచన మేరకు జగిత్యాల, పెద్దపెల్లి జిల్లాల సీసీఆర్ సంస్థ సభ్యులు అంజయ్య కుటుంబాన్ని పరామర్శించి, రూ.15వేలు అందజేశారు. సంస్థ సభ్యులు నిమ్మ తిరుపతి, గంధం ప్రశాంత్, పాడేటి శ్రీకాంత్, కందికట్ల రాజేశం, ఆడెపు శ్రీధర్, ఉప్పు రమేశ్ పాల్గొన్నారు.